

చేర్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



చేర్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మొద్దు

- ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు గెలుస్తాం
- సీఎం కేసీఆర్ పాలనలో రైతే రాజు
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- చేర్యాలలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ రాజయ్య
- ప్రచారంలో పాల్గొన్న పల్లా సతీమణి నీలిమా, కుమారుడు అనురాగ్‌రెడ్డి
- బతుకమ్మ, బోనాలతో అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు

చేర్యాల, నవంబర్ 3 : తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది యువకులను బలితీసుకున్న కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మొద్దని, తాజా సర్వే ప్రకారం బీఆర్ఎస్ 90 నుంచి 100 సీట్లు సాధిస్తుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో 7,8,9,10వ వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమా, కుమారుడు అనురాగ్‌రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ, బోనాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి, కుమారుడు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వాసవి గార్డెన్ సమీపంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని, సీఎం కేసీఆర్ ఉద్యమంతో తప్పని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో దేశంలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 సీట్లు సాధించి సీఎం కేసీఆర్ మరో చరిత్ర సృష్టించబోతున్నట్లు తెలిపారు.

**సీఎం కేసీఆర్ పాలనలో రైతేరాజు : ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉండేదని, సీఎం కేసీఆర్ పాలనలో రైతు రాజు అయ్యాడని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలిపారు. ప్రచారంలో భాగంగా చేర్యాలలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం నల్లేరు మీద నడకే అవుతుందన్నారు. సీఎం కేసీఆర్ తాజాగా ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అన్నివర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు అన్నివిధాలుగా మేలు చేసిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఖాయమైపోయింది : పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమా

చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలతో చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ఖాయమైపోయిందని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమా అన్నారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వార్డుల్లో ఆమె విస్తృత ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను పొందని వారు ఎవరూ లేరని చెప్పారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మొదటి నుంచి కష్టపడి పనిచేసే వ్యక్తి అని, జనగామ, చేర్యాల ప్రాంతాలను అభివృద్ధి చేస్తారని తెలిపారు. రానున్న రోజుల్లో అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, మంగోలు చంటి, యాట కనకమ్మ, జుబేదాఖాతూన్ ఎక్బాల్, బీఆర్ఎస్‌వై నాలుగు మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య, మైనార్టీ సెల్ ఇన్‌చార్జి బీరెడ్డి ఇన్నారెడ్డి, సీనియర్ నాయకుడు మంచాల కొండయ్య, టౌన్ అధ్యక్షురాలు తాడెం రంజితాకృష్ణమూర్తి, పచ్చిమడ్ల మానస, మేడిశెట్టి ఉమాదేవి, యూత్ అధ్యక్షుడు యాట భిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నీలిమా

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

**బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

కొమురవెల్లి, నవంబర్ 3 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన 25 మంది యువకులు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పల్లా బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త.. పాత తేడా లేకుండా బీఆర్ఎస్ మెజార్టీ కోసం అందరూ సైనికుల్లా పనిచేయాలని యువకులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి ఆంజనేయులు, దెశెట్టి లక్ష్మణ్, గజ్జె మురళి తదితరులు పాల్గొన్నారు.

**'పల్లా' ప్రచార పాటల సీడీ ఆవిష్కరణ..**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 3 : జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ మద్దూరు ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన ఎన్నికల ప్రచార పాటల సీడీని గురువారం రాత్రి జనగామలో పల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. జనగామ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరనుందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవనున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గూళ్ల ఆనందం, ఓయూ జేఏసీ నాయకుడు జంగిటి కమలాకర్, నాయకులు డాకూరి తిరుపతిరెడ్డి, మాచర్ల రఘు, పాకాల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'పల్లా'కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం



తీర్మాన పత్రాన్ని పల్లా నీలిమాకు అందజేస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

చేర్యాల, నవంబర్ 3 : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మండలంలోని గుర్జకుంట గ్రామ మున్నూరుకాపు సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. అనంతరం రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ తాడెం రంజితాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘం నాయకులు శుక్రవారం చేర్యాలలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమా, కుమారుడు అనురాగ్‌రెడ్డికి తీర్మాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం గ్రామ అధ్యక్షుడు రాజయ్య, ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి భూమయ్య పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

కొమురవెల్లి, నవంబర్ 3 : ప్రశాంత వాతావరణంలో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి సూచించారు. నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ఐనాపూర్, గురువన్నపేటలో సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమన్నారు. ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదంటే 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొమురవెల్లి, చేర్యాల ఎస్సైలు నాగరాజు, భాస్కర్‌రెడ్డి, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి



జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న టీడీపీ నాయకులు

**జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 3 : మోసపూరిత హామీలతో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని జనగామ జిల్లా జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలం సలాఖపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంపత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఆ పార్టీల నాయకులను ప్రశ్నించాలన్నారు. రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. జనగామ ఎమ్మెల్యేగా డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అనంతరం టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఏడాకుల సురేందర్‌రెడ్డితోపాటు పలువురు టీడీపీ నాయకులు సంపత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో ఎం పీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి ఖాజా ఆరీఫ్, మాజీ ఎంపీటీసీ సూర్న ఐలయ్య, నాయకులు బోయిని శ్రీనివాస్, గూళ్ల ఆనందం, పుట్ట వెంకట్రమణారెడ్డి, జంగిటి కమలాకర్, ఐలయ్య, రామచంద్రరెడ్డి, బియ్య రమేశ్, లింగం పాల్గొన్నారు.

# కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలి

కొమురవెల్లి, నవంబర్ 3 : ముచ్చటగా ముడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని కోరుతూ శుక్రవారం సికింద్రాబాద్ బొల్లారం సమీపంలోని కౌకూరు దర్గాలో కొమురవెల్లి మైనార్టీ మండలాధ్యక్షుడు ఎండీ అర్షద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ఎలాంటి మత ఘర్షణలు లేకుండా ప్రజలంతా అన్నదమ్ముల్లా ఉన్నారని తెలిపారు. మరోసారి వందకుపైగా సీట్లు సాధించి బీఆర్ఎస్ ప్రభుత్వం ముడోసారి ఏర్పాటు కావాలని దేవుడికి మొక్కుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బచ్చల పరశురాములు, కరుణాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న నాయకులు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కొమురవెల్లి, నవంబర్ 3 : మండలంలోని ఐనాపూర్‌కు చెందిన గోవిందారం కృష్ణామూర్తి గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.5 వేలు మృతుడి కుటుంబానికి పంపగా, స్థానిక నాయకులు అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు స్వామిగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నర్సింహులు, నాయకులు ఉన్నారు.